


# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 05 మార్చి 2025




# కూటమి ప్రభుత్వంపై పట్టభద్రులు ఉంచిన విశ్వాసం నిలుపుకొంటాము



శతఘ్ని న్యూస్: ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల ఘన విజయంతో కూటమి ప్రభుత్వంపై ఎంత నమ్మకం పెట్టుకున్నారో అర్థమైందని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కళ్యాణ్ ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. ఈ ఎన్నికల్లో గెలిచిన శ్రీ పేరాబత్తుల రాజశేఖరం గారికీ, శ్రీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గారికీ మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను. గత ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థనే కాదు యువత ఆకాంక్షలను సైతం ఛిన్నాభిన్నం చేసింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారి అనుభవంతో కూడిన దార్శనిక పాలనతో అన్ని పరిస్థితులనూ చక్కదిద్దుకొంటూ వస్తున్నారు. గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారు రాష్ట్ర అభివృద్ధికి ఇతోధికంగా సహకరిస్తున్నారు. కేంద్రం అండదండలతో– అభివృద్ధి, సంక్షేమం సమంగా చూస్తూ రాష్ట్రంలో శ్రీ చంద్రబాబు గారు పాలన సాగిస్తున్నారు. ఈ ఎన్నికల తీర్పు ద్వారా కూటమి ప్రభుత్వంపై పట్టభద్రులు, మేధావులు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకొంటామని శ్రీ పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

## జెర్మనీ పర్యాటన లో మంత్రివర్యులు కందుల దుర్గేశ్



శతఘ్ని న్యూస్: బెర్లిన్ ఎక్స్ పో సెంటర్ సిటీలో నేటి నుండి ప్రారంభమయ్యే ఐటీబీ బెర్లిన్ – 2025 సదస్సులో పాల్గొనేందుకు జెర్మనీ చేరుకున్న రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు శ్రీ కందుల దుర్గేశ్ గారికి ఎయిర్పోర్ట్ లో ఘన స్వాగతం పలికిన జనసేన–కూటమి నేతలు.






## జనవాణిలో వినతుల స్వీకరణ

శతఘ్ని న్యూస్: మంగళగిరి, జనసేన పార్టీ కేంద్ర కార్యాలయం మంగళగిరిలో మంగళవారం నిర్వహించిన జనవాణి కార్యక్రమంలో పలువురు తమ సమస్యలను తెలియచేస్తూ అర్జీలు సమర్పించారు. ఎం.ఎస్.ఎం.ఈ. కార్పోరేషన్ ఛైర్మన్ టి. శివశంకర్ మరియు జనసేన పార్టీ పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు అర్జీలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అజయ్ వర్మ తాగూర్, వీర మహిళ ప్రతినిధి శ్రీమతి సోమరౌతు అనురాధ, లీగల్ సెల్ ప్రతినిధి చేజర్ల వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన తెలంగాణ జనసేన నాయకులు

శతఘ్ని న్యూస్: కూకట్‌పల్లి, మార్చి 14వ తేదీన పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు సంబంధించి తెలంగాణ రాష్ట్రం నుండి జిల్లాల నాయకులు, నియోజకవర్గం నేతలు పార్టీ కార్యకర్తలు తరలి రావాలని తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు నేమూరి శంకర్ గౌడ్ కోరారు. దీనిలో భాగంగా మంగళవారం కూకట్‌పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ ఆధ్వర్యంలో కూకట్ పల్లి లోని వైష్ణవి గ్రాండ్ హోటల్ లో నిర్వహించిన సమావేశంలో పాల్గొన పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేశారు. 14వ తేదీన జనసేన నేతలు భారీ ఎత్తున తరలివచ్చి ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని కోరారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ హోదాలో మొట్టమొదటిసారిగా జరుగుతున్న పార్టీ ఆవిర్భావ సభ ఇది అని చిత్రాడ సభ వేదికగా పార్టీకి సంబంధించిన పలు అంశాలను అధినేత పవన్ కళ్యాణ్ వెల్లడిస్తారని ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కూడా పార్టీని బలోపేతం చేసేందుకు పవన్ కళ్యాణ్ సూచనలు చేయనున్నారని వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు నాయకులు సైతం సిద్ధంగా ఉండాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి నాయకులు, వివిధ నియోజకవర్గాల ఇంచార్జులు, వీరమహిళలు, జనసేన నాయకులు మరియు జనసైనికులు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 05 మార్చి 2025







# అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన చిల్లపల్లి



శతఘ్ని న్యూస్: మంగళగిరి ఆటోనగర్ లోని ఏ.పి.ఎం.ఎస్.ఐ.డి.సి కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా అధికారులతో ఏపీ మెడికల్ సర్వీసెస్ & ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్య సేవలో గొప్ప సేవ చేయడం ద్వారా సమాజానికి మంచి చేయవచ్చు. అలాంటి సేవలను మన ద్వారా పేద ప్రజలకు అందించేందుకు, నాకు ఈ గొప్ప అవకాశాన్ని కల్పించిన మా జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు తెలుపుతూ, కూటమి ప్రభుత్వంలో ఆరోగ్య సంరక్షణ మరియు మెరుగైన వైద్య సేవలను ప్రతి పేదవానికి అందించే దిశగా రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సత్య కుమార్ అధ్యక్షతన ఏపిఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ గిరీషా ఆధ్వర్యంలో మనమందరం వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకురావాలని తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో 100 పడకల ఆసుపత్రి నిర్మాణ మరియు అభివృద్ధి పనులపై ఆరా తీస్తూ వంద పడకల ఆసుపత్రులను అత్యాధునిక వసతులతో తీర్చిదిద్దాలని దేశానికి రోల్ మోడల్ గా ప్రభుత్వ ఆసుపత్రులు నిలవాలనే మంత్రివర్యులు లోకేష్ ఆలోచనలను నెరవేర్చేలా.. ప్రతి జిల్లాలోని సెంట్రల్ డ్రగ్ స్టోర్స్ (సి.డి.ఎస్) నందు అన్ని మందులను ఎల్లవేళలా అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకోవాలని కోరారు. గత ప్రభుత్వంలో అడ్డగోలుగా నిల్వచేసి గడువు ముగిసినా మందుల పారవేయు తగు విధానాలపై, గత ప్రభుత్వం పెండింగులో ఉంచిన బకాయిలను త్వరలోనే చెల్లించేలా చర్యలు తీసుకోవడంపై, టెండర్లు, కాంట్రాక్టులను సింగిల్ విండో విధానంతో సులభతరం చేయడం, కేంద్ర ప్రాయోజిత పథకం ద్వారా నిర్మించిన మెడికల్ కాలేజీలపై, నాబార్డ్ పథకం ద్వారా నిర్మించిన ప్రభుత్వ ఆసుపత్రులపై, క్యాన్సర్ కేర్ ఆసుపత్రి మరియు ఆధునిక క్యాన్సర్ సంరక్షణను అందించేలా కాన్సర్ ఆసుపత్రులు. ఏపిఎంఎస్ఐడిసి ఉద్యోగుల ఆరోగ్య భీమా వర్తింపు మరియు అమలు, ఆధునిక వసతులు, అధునాతన సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు మరియు పలు అభివృద్ధి అంశాలపై చర్చించడం జరిగింది. ఈ సమీక్ష సమావేశంలో ఏపిఎంఎస్ఐడిసి చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, ఏపిఎంఎస్ఐడిసి మేనేజింగ్ డైరెక్టర్ గిరిషా, ఏపిఎంఎస్ఐడిసి చీఫ్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావు, జి.సుధాకర్ రెడ్డి, పి. హర్షవర్ధన్ రావు, అన్ని జిల్లాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు పాల్గొన్నారు.

## పాఠశాల వార్షిక దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న చిల్లపల్లి



శతఘ్ని న్యూస్: పాత మంగళగిరిలోని బోసుబొమ్మ సెంటర్ నందు గల ఎస్.ఎల్.ఎం చైతన్య యు.పి.స్కూల్ వార్షిక దినోత్సవ వేడుకల్లో పాల్గొని సందేశాత్మకంగా సాగిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించిన ఏ.పి.ఎం.ఎస్.ఐ.డి.సి చైర్మన్ మరియు జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ చిల్లపల్లి శ్రీనివాసరావు. అనంతరం, ఎస్.ఎల్.ఎం. విద్యాసంస్థల వ్యవస్థాపకులు సింది బాలకృష్ణ మాస్టర్, స్కూల్ ప్రిన్సిపల్ చిల్లపల్లి శ్రీనివాసరావుని శాలువాతో సత్కరించి, మెమెంటోను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా చిల్లపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ పిల్లలు సందేశాత్మకంగా చేసిన నృత్యాలు నేటి తరం యువతరానికి బాల్యం నుంచే ఎంతో అవసరం, శుభకరం మరియు శ్రేయస్కరం కూడా ప్రతి విద్యార్థి స్థిరత్వానికి గురువులే ప్రప్రథమం. మొబైల్ ఫోన్ మరియు ఇంటర్నెట్ వినియోగాన్ని సరైన రీతిలో ఉపయోగించుకుంటూ వినూత్నాత్మక ఆవిష్కరణలకు దోహద పడుతుంది. మీ యొక్క ఇష్టమైన రంగాలలో రాణిస్తూ మీరు స్థిరపడమే కాకుండా మీ తోటి వారికి సహాయపడే స్థితికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపి పద్మశాలి వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ పర్వతం మధుసూదన్ రావు, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ యువజన నాయకులు చిట్టెం అవినాష్, తిరుమల తిరుపతి దేవస్థానంలో పాలకమండలి సభ్యురాలు తమ్మిశెట్టి జానకి దేవి, ఎస్.ఎల్.ఎం. విద్యాసంస్థల వ్యవస్థాపకులు సింది బాలకృష్ణ మాస్టర్, జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ సోషల్ మీడియా కో–ఆర్డినేటర్ నందం మోహనరావు, స్కూల్ ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

బుధవారం, 05 మార్చి 2025




## నార్పల జనసేన ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: అనంతపురం జిల్లా, శింగనమల నియోజకవర్గం, నార్పల, మండల, జనసేన పార్టీ నాయకులు 12వ ఆవిర్భావ దినోత్సవ గోడపత్రికలను సింగనమల నియోజకవర్గం ఇంచార్జ్ సాకే మురళి, జిల్లాకమిటీ సభ్యుల ఆద్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణమాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా జనసేన పార్టీ వేదికగా ప్రజా సమస్యలపై ఎన్నో పోరాటాలు చేశామని ఈసారి ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ఉత్సవం చేసుకుందామన్న జనసేన అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పిలుపుతో జనసేన కార్యకర్తలు పవన్ కళ్యాణ్ అభిమానులలో కొత్త ఉత్సాహం ఉర్రూతలూగుతోందన్నారు. ఆవిర్భావము నుండి అభివృద్ధి వరకు తోడుగా ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సభలో పాల్గొని వేడుక చేసుకోవాలని సూచించారు. మునుపెన్నడూ చూడని విధంగా మన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయే సభగా ఈ 12వ ఆవిర్భావ దినోత్సవం జరుపుకుందామని, ప్రతి ఒక్క జనసైనికుడు, వీర మహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు పిఠాపురం నియోజకవర్గంలోని చిత్రాడలో జరిగే ఆవిర్భావ సభకు కదలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సింగనమల నియోజకవర్గ సమన్వయకర్త సాకే మురళీకృష్ణ, జిల్లా కార్యదర్శి చొప్పా చంద్రశేఖర్, జిల్లా సంయుక్త కార్యదర్శులు పురుషోత్తం రెడ్డి మరియు కృష్ణమూర్తి, నార్పల మండల కన్వీనర్ గంజికుంట రామకృష్ణ, ఉపాధ్యక్షులు దాడి తోట శివయ్య, నాయకులు అశ్వత్ రెడ్డి, వినోదం నారాయణస్వామి, సాకే రాజు, శ్రీధర్ బాబు, కుల్లాయప్ప, వినోదం లోకేష్, నాగరాజు యం . కుళ్లాయప్ప తదితరులు పాల్గొన్నారు.



## దువ్వాడ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన కొవ్వూరు జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: వైయస్ఆర్సీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అసెంబ్లీ ప్రాంగణంలో చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలు కొవ్వూరు నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు జనసైనికులు తీవ్రంగా ఖండించారు. దువ్వాడ శ్రీనివాస్ వ్యాఖ్యలు ప్రశ్నించే గొంతు ఏమైంది..? ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దగ్గర నెలకు 50 కోట్లు తీసుకున్నట్లు ఆరోపించారు. అలాగే జనసైనికులని జనసైకోలుగా విమర్శించాడు. తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని క్షమాపణలు చెప్పాలని జనసేన నాయకులు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ కొవ్వూరు నియోజకవర్గం జనసేన పార్టీ టౌన్ నాయకులు పోలిశెట్టి శివ, జనసేన పార్టీ కొవ్వూరు మండల అధ్యక్షులు సుంకర సత్తిబాబు, జనసేన పార్టీ సీనియర్ నాయకులు గంగుమళ్ల స్వామి, జిల్లా నాయకులు జక్కల శీను, జనసేన పార్టీ సీనియర్ నాయకులు అచ్యుతరాయుడు, జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి మైగపుల బాలకృష్ణ, జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి కాపకాయల సతీష్, జనసేన పార్టీ కార్యదర్శి బొడసింగ్ రాంబాబు ఫిర్యాదు పత్రం కొవ్వూరు టౌన్ పరిధిలో ఉన్న డిఎస్పీ దేవా కుమార్ కి ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. దువ్వాడ శ్రీనివాస్ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## తమ్మయ్య నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన ఆవిర్భావ సభ సమన్వయకర్తలు



శతఘ్ని న్యూస్: పిఠాపురం, జనసేన పార్టీ ఆవిర్భావ సభ పిఠాపురం నియోజకవర్గ సమన్వయకర్తలు పివిఎస్ఎన్ రాజు, దాసరి రాజు మాధురి విద్యాలయాల చైర్మన్ జనసేన నాయకులు తమ్మయ్య నాయుడుని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించడం జరిగింది.

## ఆలపాటికి శుభాకాంక్షలు తెలిపిన గాదె



శతఘ్ని న్యూస్: గుంటూరు, కృష్ణా గ్రాడ్యుయేట్స్ కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి ఘనవిజయం సాధించిన ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ ని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు అడ్డుకున్నవారిపై చర్యలు తీసుకోవాలని డిప్యూటీ తహసిల్దారుకి వినతి



శతఘ్ని న్యూస్: ఎస్.కోట నియోజకవర్గ జనసేన నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు ఆధ్వర్యములో రేగపుణ్యగిరి గిరిజనులు తమ రోడ్డు నిర్మాణానికి గల ఆటంకాలు తొలగించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. కూటమి ప్రభుత్వం ఉపాధిహామీ నిధులను 4 కోట్లు కేటాయించి 3.5 కిలోమీటర్లు రోడ్డుకి శంకుస్థాపనలు చేసి పనులు ప్రారంభించినప్పటికి, సోమవారం దిగువ గ్రామములో ఉన్న కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా పనులు నిలుపుదల చెయించారని, వారితో నయాన, భయాన మాట్లాడి రోడ్డు పనులకు ఆటంకము లేకుండా చేయాలని, రిజర్వ్ ఫారెస్ట్ అనుమతులు కూడా త్వరగా వచ్చేలా చూడాలని తద్వారా మార్చి నెలాఖరుకి రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని, ఎ.కోట మండల డిప్యూటి తహసీల్దార్ భరత్ కి, రేగపుణ్యగిరి గిరిజనులు విజ్ఞప్తి చేశారు. ఫారెస్ట్ అనుమతులు త్వరగా వచ్చేలా చేయాలని వారు కలెక్టరకి వినతిపత్రం సమర్పించారు. ఫారెస్ట్ అధికారులతో మాట్లాడాలని సమస్య పరిష్కరిస్తామని వారికి కలెక్టర్ అంబేత్కర్ హామీ ఇచ్చారు.

## గ్రామ ప్రజల నీటి కొరత తీరుస్తున్న జనసైనికులు



శతఘ్ని న్యూస్: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు నియోజకవర్గం, గుంటూరు రూరల్ మండలం, చినపలకలూరు గ్రామంలో ఆర్పీ బజారులో నీళ్లు లేక ప్రజలు ఇబ్బంది పడుతుంటే జనసేన పార్టీ ఆధ్వర్యంలో వారి సొంత నిధులతో వాటర్ ట్యాంకర్లు తీసుకొచ్చి ఇంటి వద్దకు నీళ్లు అందించడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి దేగల లక్ష్మణ్ మాట్లాడుతూ మా గ్రామ అభివృద్ధి మరియు సేవ చేయడమే మా లక్ష్యం, మా నాయకుడు కొణిదెల పవన్ కళ్యాణ్ మాకు ఆదర్శం అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి దేగల లక్ష్మణ్, మండల కార్యదర్శులు గణితి ధనసాయి కుమార్, బొందలపాటి సాంబశివరావు, గ్రామ అధ్యక్షులు తుమ్మల ఏడుకొండలు, గ్రామ జనసేన నాయకులు తుమ్మల సురేష్ కుమార్, పాలపాటి శేఖర్, వాసా యాలాద్రి, డబ్బారి రామచంద్రయ్య, ఆలా దాసు తదితర జనసైనికులు పాల్గొన్నారు.

## కొరికాన రవి కుమార్ ను మర్యాదపూర్వకంగా కలిసిన 'వీవింగ్ లైవ్స్' డాక్యుమెంటరీ చిత్ర బృందం



శతఘ్ని న్యూస్: ప్రపంచ ప్రఖ్యాత పొందూరు ఖాదీ బ్యాక్‌డ్రాప్‌గా చేనేత కార్మికుల జీవితాలను ప్రతిబింబించేలా తీసిన లఘు చిత్రం 'వీవింగ్ లైవ్స్' ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ తెలంగాణలో ఉత్తమ డాక్యుమెంటరీ అవార్డ్ గెలుచుకుంది. ఈ డాక్యుమెంటరీని సంపత్ పవన్ ఫిల్మ్స్ కంపెనీ, శ్రీకాకుళం హవా కలిసి నిర్మించారు. ఈ ప్రాజెక్ట్‌లో పలువురు ప్రతిభావంతులైన వ్యక్తులు సహకారాన్ని అందించారు. అంతర్జాతీయ వేదికపై ఇలాంటి గుర్తింపు పొందడం శ్రీకాకుళం జిల్లాకు గర్వకారణంగా భావిస్తూ, 'వీవింగ్ లైవ్స్' పేరుతో తీసిన లఘుచిత్రానికి ఉత్తమ డాక్యుమెంటరీ అవార్డు రావడం పట్ల ఎస్.యు.డి.ఏ చైర్మన్, శ్రీకాకుళం జిల్లా జనసేన నాయకులు కొరికాన రవికుమార్ చిత్ర బృందనికి సన్మానించి ప్రత్యేకంగా అభినందించారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 05 మార్చి 2025




## ఆవిర్భావ దినోత్సవాన్ని కలిసికట్టుగా అత్యంత విజయవంతం చేద్దాం: చిలకం మధుసూదన్ రెడ్డి



శతఘ్ని న్యూస్: ధర్మవరం, ఈ నెల 14 వ తేదీన పిఠాపురం, చిత్రాడలో జరగబోయే జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయుట కొరకు మంగళవారం ధర్మవరం పట్టణంలోని జనసేన పార్టీ నూతన కార్యాలయంలో హిందూపురం పార్లమెంట్ పరిధిలో ఉన్నటువంటి 7 నియోజకవర్గాల జనసేన పార్టీ ఇన్చార్జ్ లతో, పాయింట్ ఆఫ్ కాంటాక్ట్స్, మండల అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, వీరమహిళలు, ముఖ్య నాయకులతో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 14 వ తేదీన జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ దినోత్సవాన్ని కని, విని ఎరుగని రీతిలో పవన్ కళ్యాణ్ పేరు, జనసేన పార్టీ గురించి దేశవ్యాప్తంగా చర్చించుకునే విధంగా ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేసి పిఠాపురానికి లక్షల్లో తరలి వెళ్లాలని పిలుపునిచ్చారు. హిందూపురం పార్లమెంట్ పరిధిలో వున్న 7 నియోజకవర్గాల్లో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి నియోజకవర్గంలో ఇన్చార్జ్ ల ఆధ్వర్యంలో పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ లతో సమావేశాలు నిర్వహించాలన్నారు.

## ఆలపాటి గెలుపు పట్టభద్రుల కలల సాకారానికి నాంది: పెంటేల బాలాజి



శతఘ్ని న్యూస్: చిలకలూరిపేట, ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయం పట్టభద్రుల కలల సాకారానికి నాంది అని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి తెలిపారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ కూటమిలో రాజకీయ నాయకుల మధ్య సమన్వయం, వ్యూహాత్మక ఎత్తుగడలు, ప్రచార సరళి, ప్రభుత్వంపై పట్టభద్రుల్లో ఉన్న సానుకూలత కూటమి అభ్యర్థి అలపాటి విజయానికి దారితీశాయని విశ్లేషించారు. ప్రభుత్వంపై నమ్మకంతో ఉద్యోగులు మద్దతుగా నిలిచారని బాలాజి చెప్పారు. కూటమి 9 నెలల పాలనను సైతం బేరీజు వేసుకున్న పట్టభద్రులు అధికారపక్షంవైపు మొగ్గు చూపారని, కూటమి వచ్చినప్పట్నుంచి చేపట్టిన కార్యక్రమాలు ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపుకు బాటలు వేశాయని వెల్లడించారు. ఉన్నత విద్యావంతుల గెలుపు ద్వారానే నిరుద్యోగ యువత కలలు సాకారమౌతాయన్న బలమైన నమ్మకంతోనే అన్ని వర్గాల ప్రజలు ఆదరించారని, మద్దతుగా నిలిచారని వివరించారు. రాష్ట్రప్రగతి, అభివృద్ధికి ఓటు వేయాలని పట్టభద్రులు ఓటు వేశారని వెల్లడించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తరువాత జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి పూర్తి స్థాయిలో వెల్లడైన సంతృప్తి ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రస్ఫుటమైందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అభి వృద్ధిలో 20 సంవత్సరాలు వెనక్కి తీసుకెళ్లారని, ఏటా జాబ్‌కార్డు విడుదల చేస్తానని, మెగా డీఎస్సీ తీస్తామని యువతను మోసం చేశారన్నారని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రకటించిన మెగా డీఎస్సీ, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల చెల్లింపులు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, విద్యా వ్యవస్థలో తీసుకొస్తున్న మార్పులు, ఉన్నత విద్యను గాడిన పెట్టేందుకు వీసీల నియామకం తదితర అంశాలు ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ విజయానికి బాటలు వేశాయని పేర్కొన్నారు.

## బలసా శ్యామ్ సుందర్ కుటుంబాన్ని పరామర్శించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: రాజాం, జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా ప్రోగ్రాం కమిటీ సభ్యులు బలసా శ్యాంసుందర్, తల్లి బలసా సీతమ్మ ఇటీవల కాలం చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు ఏ.ఐ.టి.కె.ఎస్.ఎస్ జాతీయ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్, జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి జనసేన జానీ రాజాం నియోజకవర్గం రేగిడి మండలం, సంకిలి గ్రామంలో ఉన్న బలసా శ్యామ్ సుందర్ స్వగృహానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బలసా సీతమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించారు. అదేవిధంగా ఆ కుటుంబాన్ని ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దువ్వాడ నోరు అదుపులో పెట్టుకో...!

**జిల్లా సీనియర్ నాయకులు మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కొప్పుల వెలమ వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డా.రవి కుమార్ మిడతాన**



శతఘ్ని న్యూస్: గజపతినగరం, మా అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మి విమర్శించేంత స్థాయా నీది? అని జిల్లా సీనియర్ నాయకులు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కొప్పుల వెలమ వెల్ఫేర్ & డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డా.రవి కుమార్ మిడతాన అన్నారు. మంగళవారం వారి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసి ఆయన మాట్లాడారు నెలకు రూ 50 కోట్ల ముడుపులను దమ్ముంటే నిరూపించు, జనసైనికులు, వీర మహిళలు నీకు తగిన బుద్ధి చెబుతారు. ప్రజలకు సంక్షేమాన్ని పూర్తిస్థాయిలో అందించేది కూటమి ప్రభుత్వం మాత్రమే, ప్రజలు ఛీ కొట్టిన వైసీపీకి ప్రతిపక్ష హోదా ఎలా వస్తుంది?దువ్వాడ శ్రీనివాస్ తీరును రాష్ట్ర ప్రజలు గ్రహిస్తూనే ఉన్నారు. డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ పై,కూటమి ప్రభుత్వంపై దువ్వాడ చేసిన ఆరోపణలు లో నిజం లేదు అన్నారు. నోటికి ఇష్టం వచ్చినట్లు మాట్లడితే సహించబోమని చెప్పారు. దువ్వాడ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ పవన్ కళ్యాణ్ ని విమర్శించే స్థాయా నీది? అంటూ ప్రశ్నించారు. ఆయన మీద నమ్మకంతో ప్రజలు జనసేన పార్టీని ఆదరించి 21కి 21 సీట్లు ఇచ్చారని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు సంక్షేమ పథకాలన్నీ అందిస్తుందని స్పష్టం చేశారు.సూపర్ సిక్స్ ను తప్పక అమలు చేస్తుందని ఘంటాపథంగా చెప్పారు. ఇప్పటికే పింఛను,ఏడాదికి మూడు సిలిండర్లను ఇస్తోందని ఆయన గుర్తుచేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పరిపాలన దక్షత,పవన్ కళ్యాణ్ సహకారం, బీజేపీ ఆశీస్సులతో కూటమి ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని అన్నారు.మరోసారి పవన్ కళ్యాణ్ గారిపై,కూటమి ప్రభుత్వంపై అవాకులు చవాకులు పేలితే రోడ్డు మీద కూడా తిరగనివ్వబోమని ఆయన హెచ్చరించారు, ప్రజలంతా చీ కొడితేనే కదా అధికారం పోయి ప్రతిపక్ష హోదా కూడా రాకుండా పోయింది. ప్రతిపక్ష హోదా వస్తేనే ప్రజల సమస్యల గురించి ప్రశ్నిస్తారా ? అసలు సభకు వస్తే కదా సమయం ఇస్తారా? ఇవ్వరా? ఎంత సమయం ఇస్తారు అన్న విషయం తెలిసేది. ప్రతిపక్ష హోదా అన్నది కేవలం తప్పించుకు తిరగడానికి ఒక సాకు.అరాచకాల గురించి మాట్లాడే అర్హత అసలు మీ పార్టీలో ఎవ్వరికుంది దువ్వాడ..? వైసీపీ అంటేనే పెద్ద విధ్వంసక శక్తి అని ముద్ర పడి రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడులు పోయాయి. అభివృద్ధి కుంటుబడింది. కుప్పలు కుప్పలుగా అప్పులు తెచ్చి సంక్షేమం ముసుగులో ప్రజల్ని మభ్యపెట్టి మళ్లీ గెలుద్దామనుకున్నారు. మీరు చేసిన సంక్షేమానికి ప్రజలంతా హ్యాపీగా ఉంటే మిమ్మల్ని ఎందుకు 11కి పరిమితం చేస్తారు? అధికారం చేపట్టిన వెంటనే పింఛన్ వెయ్యి రూపాయిలు పెంచి మూడు నెలల బకాయిలు కలిపి చెల్లించిన ఘనత కూటమి ప్రభుత్వానిది.అదే వెయ్యి రూపాయిల పింఛన్ పెంచేందుకు ఏడాదికి రూ.250 చొప్పున నాలుగేళ్లు సమయం తీసుకున్న ఘనత మీ జగన్ రెడ్డి ప్రభుత్వానిది. సంక్షేమం గురించి మాట్లాడే హక్కు మీకెక్కడుంది. ఎన్నికల ముందు ఇంట్లో ఉన్న ప్రతి బిడ్డకు అమ్మఒడి ఇస్తానని చివరికి యూటర్న్ తీసుకున్నాడనేగా ఆ జగన్ మామయ్యను అంతా చీకొట్టారు. అయినా సిగ్గురాలేదా? అధికారం చేపట్టిన ఎన్నాళ్లకి అమ్మఒడి అమలు చేశారు.ఇప్పుడు కూటమి ప్రభుత్వాన్ని విమర్శించే నైతిక హక్కు మీకుందా?సరైన ఇసుక పాలసీ అమలు చేయకుండా భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టారు.బాబాయ్ గొడ్డలి వేటు మాదిరి ఎంతో మందిని బలి చేశారు. దళిత డాక్టర్ సుధాకర్ ప్రశ్నించినందుకు పిచ్చోడిని చేసి చంపేశారు.ఎమ్మెల్సీ దళితుడిని చంపి బాడీ డోర్ డెలివరీ ఇచ్చాడు. అరాచకం అనే మాటకు పర్యాయ పదమే వైసీపీ. దువ్వాడా నీకు అసలు మాట్లాడే అర్హత ఉందా? ఐదేళ్ల నుంచి ప్యాకేజీ ప్యాకేజీ అని మొరుగుతున్నా, నిందలు వేయడం ప్రజల్ని తప్పుదోవ పట్టించడం కాదు. దమ్ముంటే నిరూపించి మాట్లాడండి. మా నాయకుడు పవన్ కళ్యాణ్ రాష్ట్ర బాగు కోసం ఎన్నో త్యాగాలు చేసిన వ్యక్తి.గెలిచాక ఇప్పటి వరకు కనీసం ఒక్క రూపాయి జీతం తీసుకోని వ్యక్తి. తాను తీసుకున్న శాఖలో ఆర్థిక పరిస్థితి చూసి ఇచ్చిన క్యాంపు కార్యాలయాన్ని నిర్వహణ భారం ఎందుకని వదులుకున్న వ్యక్తి.అలాంటి నాయకుడి కాళ్లు కడిని నెత్తిన చల్లుకున్నా మీరు చేసిన పాపాలకు ప్రాయచ్చిత్తం కలగదు. వరదలు వస్తే పంచాయతీలకు సొంత డబ్బు 4 కోట్లు ఖర్చు చేసిన వ్యక్తి పవన్ కళ్యాణ్ గారు.రెండు కోట్లు ప్రకటించి ఎగ్గొట్టిన వ్యక్తి మీ పార్టీ నాయకుడు ఆయన మీద నిందలు వేస్తే జనం తరిమి తరిమి కొడతారు ఒక్కొక్కడిని,ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడక పోతే దువ్వాడా, జనం రాళ్లతో కొట్టే రోజులు వస్తాయి జాగ్రత్త. కుటుంబాన్ని, భార్య పిల్లలని గాలికి వదిలేసి..సభ్య సమాజం తలదించుకునేలా ఉంపుడుగత్తెతో తైతక్కలాడే నువ్వు నీతులు మాట్లాడడమా..? మీకు నిజంగా ప్రజా సమస్యల పట్ల నిబద్ధత ఉంటే 11 మంది రోజూ అసెంబ్లీకి వెళ్లండి.ప్రతి సభ్యుడికీ ఇచ్చినట్టు మీ వాళ్లకి సమయం ఇస్తారు. ప్రజల సమస్యలు మాట్లాడండి అంతా హర్షిస్తారు. వేటు భయంతో 11 మంది 11 నిమిషాలు సభలోకి వచ్చి గవర్నర్ లాంటి వ్యక్తిని కించపర్చే చర్యలకు పాల్పడి.సభలో అల్లర్లు చేసి మీడియా ముందుకు పిచ్చ ఏడుపులు ఏడిస్తే.. జనం అన్నీ చూస్తూనే ఉంటారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కాళిదాసు పాత్రి, రమునాయుడు, దేముళ్ళ, కుర్మారావు, మజ్జి సత్యనారాయణ, శ్రీరామ్, శ్రీనివాస్, మోహన్, యస్వంత్, నారాయణ రావు కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 05 మార్చి 2025

# ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఆరణి శ్రీనివాసులు



శతఘ్ని న్యూస్: తిరుపతి, మార్చ్ 14వ తేదీన చిత్రాడ, పిఠాపురంలో జరగబోయే జనసేన పార్టీ ఆవిర్భావ సభను విజయవంతం చేయాలని తిరుపతి పార్లమెంట్ సమన్వయకర్త, జనసేన పార్టీ తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సోమవారం సాయంత్రం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు తిరుపతి పార్లమెంట్ పరిధిలో ఉన్న గూడూరు నియోజకవర్గ నాయకులు జనసేన పార్టీ రాష్ట్ర లీగల్ సెల్ కార్యదర్శి మరియు ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర రావు, గూడూరు నియోజకవర్గం పిఓసి కె.మోహన్ మరియు జనసేన నాయకులతో జనసేన పార్టీ ఆవిర్భావ సభ కోసం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రావు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన తర్వాత జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు కార్యకర్తలు పెద్ద యెత్తున తరలి వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన నాయకులుకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు శేఖర్, వెంకటరమణ, కార్తీక్, సునీల్ కుమార్, గురుబాబు, ఉప్పు సాయికిరణ్ పాల్గొన్నారు.

## దువ్వాడ శ్రీనివాస్ పై అమలాపురం జనసేన నాయకుల ఫిర్యాదు

శతఘ్ని న్యూస్: అంబేద్కర్ కోనసీమ జిల్లా ఈ నెల జరిగినటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు మొదటి రోజులో భాగంగా వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పవన్ కళ్యాణ్, జనసైనికులపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ అమలాపురం డి.ఎస్. పికి అమలాపురం జనసేన నాయకులు మంగళవారం ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ గండి దేవి హారిక, మున్సిపల్ కౌన్సిలర్ పడాల శ్రీదేవి, గొల్లకోటి విజయలక్ష్మి, తిక్క రాణి, సీనియర్ నాయకులు సూదా చిన్న, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సంయుక్త కార్యదర్శి చిక్కం భీముడు, ఉప సర్పంచ్ కంకిపాటి వీరబాబు, సఖిలే చిట్టిబాబు, తూము రమేష్, చాట్ల మంగతాయారు, ఆకెటి శీను, ఆకేటి వెంకన్న, గొల్లకోటి వెంకటేష, వంగా నాయుడు, సూరపరెడ్డి సురేష్, ఈలి హేమంత్, ఆకుల నాగశ్రీను, అప్పన్న వెంకటేశ్వరరావు తదితర నాయకులు జనసైనికులు వీర మహిళలు పాల్గొన్నారు.



## దువ్వాడ అనుచిత వ్యాఖ్యలపై జనసేన నాయకుల ఫిర్యాదు

శతఘ్ని న్యూస్: కాకినాడ రూరల్ నియోజకవర్గం, కరప మండలం, కరప పోలీస్ స్టేషన్ లో గత నెల 24వ తేదీన శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీకి చెందిన ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ మీడియా సమావేశంలో దురుద్దేశంతో ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి వర్యులు కొణిదల పవన్ కళ్యాణ్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకుగాను కాకినాడ రూరల్ ఎమ్మెల్యే మరియు జనసేన పార్టీ రూరల్ ఇంచార్జ్ పంతం నానాజీ ఆదేశాలతో కరప మండల సీనియర్ జనసేన నాయకుడు భోగిరెడ్డి కొండబాబు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి భోగిరెడ్డి గంగాధర్ ఆధ్వర్యంలో గోదావరి జిల్లాల ఎన్నికల నిర్వహణ కో-కన్వీనర్ నున్న గణేష్ నాయుడు, కరప పోలీస్ స్టేషన్ ఎస్సై పి సునీతకి ఫిర్యాదు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి పప్పులు మళ్ళీ బాబు, గోన ఆంజనేయులు, యాళ్ల వీర వెంకట సత్యనారాయణ, యాళ్ల హరినాథ్, జిల్లెల్ల ప్రసాద్, చిన్నారి శ్రీనివాస్, నక్క బ్రహ్మాజీ, శాఖ వంశీ తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.



## కళ్యాణదుర్గం జనసేన ఆధ్వర్యంలో ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: కళ్యాణదుర్గం, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మార్చి-14ను విజయవంతం చేసే సన్నాహక సమావేశంలో కళ్యాణదుర్గం నియోజవర్గ జనసేన పార్టీ తరపున జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్, జనసేన జిల్లా కార్యదర్శి లక్ష్మీ నరసయ్యతో పాటు నియోజవర్గ జనసేన నాయకులు, వీరమహిళలు, మండల అధ్యక్షులు, మండల కమిటీ సభ్యులు, జనసైనికులు అందరూ కలిసి అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ బాల్యం రాజేష్ ప్రసంగిస్తూ.. పిఠాపురంలో ఈనెల 14వ తేదీన అంగరంగ వైభవంగా నిర్వహించబోతున్న జనసేన ఆవిర్భావ సభకు కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన పార్టీ నుండి జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు, అభిమానులు అందరూ కలిసి పెద్ద ఎత్తున అధిక సంఖ్యలో తరలి రానున్నట్లు తెలియజేశారు. కళ్యాణదుర్గం నియోజకవర్గం నుండి జనసేన ఆవిర్భావ సభకు యుద్ధ ప్రతిపాదికన తరలి రావడానికి జనసేన నాయకులు, వీరమహిళలు, జనసైనికులు, అభిమానులు అందరూ సిద్ధంగా ఉన్నాము అని తెలిపారు.



## పిఠాపురంలో ఆవిర్భావ సభ సన్నాహక సమావేశం



శతఘ్ని న్యూస్: పిఠాపురం నియోజకవర్గం, జనసేన పార్టీ ఆవిర్భావ సభ సన్నాహక ఏర్పాట్లలో భాగంగా ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన పిఠాపురం నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చోడవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ పివిఎస్ఎన్ రాజు, ఇచ్ఛాపురం జనసేన పార్టీ ఇంచార్జి దాసరి రాజు, పిఠాపురం పార్టీ ముఖ్య నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రశాంత నగర్ పై ఎమ్మెల్యే షాజహాన్ బాషా ప్రత్యేక శ్రద్ధ



శతఘ్ని న్యూస్:రానున్న ఎండాకాలంను ద్రుష్టిలో ఉంచుకొని 30వ వార్డు ప్రజలకు నీటి సమస్య లేకుండా ఉండాలని మదనపల్లి శాసనసభ్యులు ప్రశాంత నగర్ లో బోర్ వేయించడం ప్రారంభించమని ఆదేశించారు. ఈ బోరు వేయడం వలన సప్తగిరి నగర్, ప్రశాంత నగర్, రెడ్డిస్ కాలనీ వాసులకు నీటి కొరత లేకుండా నీటి సరఫరా చేయవచ్చు. అందుకు గాను సోమవారం ఉదయం సప్తగిరి నగర్ మెయిన్ రోడ్ నందు "ఎమ్మెల్యే ఆదేశాలమేరకు పూజా చేసిన బోరు వేయడం ప్రారంభించడం జరిగినది. ఈ కార్యక్రమంలో జనసేన రీజినల్ కో ఆర్డినేటర్ దారం అనిత, సుబ్బరాజు, తెలుగు దేశం పార్టీ 30వ వార్డ్ ఇంచార్జి దుబ్బిగాళ్ల భాస్కర్, మైనారిటీ టౌన్ నాయకులు కూర్పల్లి మస్తాన్, నాగినేని రవి చంద్ర నాయుడు, గౌస్ అజాం గార్లు పర్యవేక్షించారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
బుధవారం, 05 మార్చి 2025




## ఛలో పిఠాపురం పోస్టర్లను ఆవిష్కరించిన జనసేన పార్టీ నాయకులు



**ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చేద్దాం**

**రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు**

శతఘ్ని న్యూస్: ఉమ్మడి కడప జిల్లా రాజంపేట నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయము (యల్లటూరు భవన్) నందు జనసేన నాయకులు యల్లటూరు శ్రీనివాస రాజు అధ్యక్షతన ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించడం జరిగింది. మార్చి 14న పిఠాపురం చిత్రాడలో జరగనున్న జనసేన 12 వ ఆవిర్భావ సభ చరిత్రలో నిలిచిపోతుందని, జనసేనపార్టీ ఆవిర్భావం నుండి అభివృద్ధి వరకు తోడు ఉన్న ప్రతి ఒక్కరు ఈ వేడుకల్లో పాల్గొని ఆవిర్భావ దినోత్సవ వేడుకలు విజయవంతం చెయ్యాలని పార్టీ నాయకులు, జనసైనికులు మరియు వీరమహిళలు అందరూ హాజరై కలిసికట్టుగా పండగ జరుపుకుందామని రాజంపేట జనసేనపార్టీ నాయకులు అన్నారు. అనంతరం ఛలో పిఠాపురం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట జనసేనపార్టీ సీనియర్ నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



## మెరిట్ విద్యార్థిని జయలక్ష్మిని అభినందించిన వైస్ ఛాన్సలర్

**ప్రత్యేకంగా అభినందనలు తెలిపిన సి.ఈ, ఏ.సి.ఈ తదితరులు**

శతఘ్ని న్యూస్: ఇటీవల విడుదలైన డిగ్రీ మూడవ సెమిస్టర్ పరీక్షా ఫలితాలలో 9.61 జి.పి.ఏ తో ఆంధ్ర కేసరి యూనివర్శిటీ స్థాయిలో మూడో సెమిస్టర్ నందు మొదటి ర్యాంకర్ గా నిలిచిన కనిగిరిలోని ఏ.ఎల్.ఎన్.ఎం అండ్ వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని మితుకుల జయలక్ష్మిని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్ మూర్తి హృదయపూర్వకంగా అభినందించారు. మంగళవారం ఉదయం సదరు కళాశాల కరస్పాండెంట్ రామన విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ ఎన్.వెంకటేశ్వర్లు తదితరులతో కలిసి జయలక్ష్మి వి.సి ప్రొఫెసర్ మూర్తిని ఆయన ఛాంబర్ నందు కలిసి తాను సాధించిన మార్కుల గురించి ప్రిన్సిపాల్ ద్వారా తెలియజేశారు. వెనుకబడిన ప్రాంతమైన కనిగిరికి చెందిన జయలక్ష్మి సాధించిన అత్యుత్తమ ప్రతిభ గురించి తెలుసుకున్న వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మూర్తి ఆమెకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. అంతే కాకుండా ఒక జ్ఞాపికను కూడా అందజేశారు. ఈ సందర్భంగా వి.సి ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ సదరు డిగ్రీ కళాశాలలో బి.ఎస్సీ (జువాలజీ) చదువుతున్న జయలక్ష్మి మూడో సెమిస్టర్ పరీక్షల ఫలితాలలో అన్ని విభాగాలలో అత్యుత్తమ ప్రతిభా పాటవాలను ప్రదర్శించి యూనివర్శిటీ స్థాయిలో మొదటి ర్యాంకును పొందినట్లు ఆయన ప్రశంసించారు. జయలక్ష్మిని ప్రతి ఒక్క విద్యార్థి కూడా ఆదర్శంగా తీసుకొని భవిష్యత్ లో అత్యుత్తమ ఫలితాలను సాధించి యూనివర్శిటీకి తద్వారా విద్యాబుద్ధులు అందించిన కళాశాలకు, ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకొని రావాలని సూచించారు. ఈ సందర్భంగా మెరిట్ విద్యార్థిని జయలక్ష్మిని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ సి.ఈ డాక్టర్ కే.వి.ఎన్.రాజు, ఏ.సి.ఈ డాక్టర్ అంచుల భారతీదేవి, పి.జి.కో–ఆర్డినేటర్ (నాన్ కాన్ఫిడెన్షియల్ విభాగం) డాక్టర్ ఆర్.శ్రీనివాసులు తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎల్.ఎన్.ఎం అండ్ వైష్ణవి మహిళా డిగ్రీ కళాశాల యాజమాన్యంతో బాటు కళాశాల అధ్యాపకుడు హానోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

బుధవారం, 05 మార్చి 2025




